ఉత్తమ ఇస్లామీయ సాహిత్య విలువలతో, ప్రామాణిక విషయ సంపుటితో వెలువడుతున్న

మాస పత్రిక

# పైగామ్ ఎ హిదాయత్

## (దైవసందేశం)

VOLUME 3 ISSUE 4 APRIL 2015

సంపాదకులు

**ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్**

పర్యవేక్షకులు

**మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్**

**నాజిమ్, ఇదారా అప్రఫుల్ ఉలూమ్**

మెంబర్‌షిప్ రుసుము వివరాలు

సంచిక వెల - రూ 20/- సంవత్సర రుసుము - రూ 200/-

ఎకౌంట్ పేరు: MOHD ABDUL QAVI, ఎకౌంట్ నెంబర్: 035210011034204

బ్యాంక్ మరియు బ్రాంచ్: ANDHRA BANK, MALAKPET BRANCH

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్ లైన్ ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అప్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్, హైదరాబాదు తరుపున ప్రవేశ పెడుతున్నాను.

Published at:17-1-391/2/79/A, Khaja Bagh Colony, Saidabad, Hyderabad - 59. Phone: 040-24070681 Fax: 040-24071131: 7702234385

www.idara.info E-mail: paigamehidayath@yahoo.com

విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఖుర్ఆన్ సందేశం "సూరతుల్ అస్ర్" | 5 |
| 2. | మహా ప్రవక్త మహితోక్తులు (ఇస్లాం లో నైతికతల విలువ) | 7 |
| 3. | ఆదర్శమూర్తి (ధైవ ప్రవక్త (స) గారి జీవిత చరిత్ర) | 10 |
| 4. | ఒక ఘోర పాపం (తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపడం) | 13 |
| 5. | పెళ్ళి ఇస్లామీ పరిభాషలో | 18 |
| 6. | పైగామ్ ఎ ఖుర్ఆన్ | 23 |
| 7. | పైగామ్ ఎ హదీస్ | 25 |
| 8. | జిక్రే హబీబ్ (సలల్లాహు అలైహి వసల్లమ్) | 28 |
| 9. | షాదీ కా ఇస్లామీ తసవ్వుర్ | 31 |
| 10. | ఏక్ బడా గునాహ్ (మాఁ బాప్ కీ నాఫర్మానీ కర్నా) | 35 |
| 11. | ఔరతోఁ కి నమాజ్ | 40 |


**ఉత్తర ప్రత్యుత్తరాల కోసం సంప్రదించండి**


ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17-1-391/2/79/, ఖాజాబాగ్ కాలనీ,
సయీదాబాద్, హైద్రాబాద్-500059.
ఫోన్: 040-24070681, 7702234385


- పాఠకులు నిరంతర సేవల కోసం తమ మెంబర్‌షిప్ వ్యవధి పూర్తి అయిన వెంటనే రుసుము మనీ ఆర్డర్ ద్వారా మాకు పంపగలరు లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. మీ మెంబర్‌షిప్ వివరాలు మీ సంచిక పై అతికించబడిన మీ అడ్రస్ పై లైన్ లో వుంటుంది.
- ఇస్లాం మతానికి సంబంధించిన ఎటువంటి సందేహాలకైనా మరియు మన జీవితానికి సంబంధించిన విషయాలపై సందేహాలను రాత పూర్వకంగానైనా లేక ఫోన్ ద్వారా అయినా అడిగి తెలుసుకోవచ్చు. ఫోన్ నంబర్లు: 9030557865, 9848097866, 7702234385.

ఖుర్‌ఆన్ సందేశం

لو لم ينزل غير هذه السورة لكفت الناس، لأنها شملت جميع علوم القرآن

"పవిత్ర ఖుర్‌ఆన్ లో కేవలం ఈ ఒక్క సూరహ్ మాత్రమే అవతరించినా (మానవులకు ఋజుమార్గము చూపేందుకు) సరిపోయేది. ఎందుకంటే పూర్తి ఖుర్‌ఆన్ సారాంశము ఇందులో వుంది".

–ఇమామ్ షాఫయీ (ర.అ)

సూరతుల్ అస్ర్

ఈ సూరహ్ మక్కీ అనగా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారు మక్కా నగరములో ఉండగా అవతరించింది. ఖుర్‌ఆన్ వరుసక్రమం ప్రకారం 102వది. ఇందులో 3 ఆయతులు ఉన్నాయి.

بسم الله الرحمن الرحيم  బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

*అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో*

وَالْعَصْرِ  (1) వల్ అస్ర్

*కాలము సాక్షిగా !*

إِنَّ الْإِنْسَانَ لَفِي خُسْرٍ  (2) ఇన్నల్ ఇన్‌సాన లఫీ ఖుస్ర్

*మానవుడు నిశ్చయంగా నష్టంలో ఉన్నాడు.*

అనగా విశ్వాసము మరియు సత్కార్యాలకు దూరముగా వున్న వారు చాలా నష్టములో ఉన్నారు. దీనికి చరిత్రే సాక్ష్యము. ఎందుకంటే (విశ్వాసము మరియు సత్కార్యాలకు దూరమైన) ఎన్నో తెగలవారు ఇహలోకము లోనే దైవాగ్రహానికి గురయ్యారు. (ఉదాహరణకు ఫిరౌన్ మరియు అతడి సంతతికి చెందిన వారు). ప్రతీ కాలములోనూ దేవుడు అవతరింపజేసిన గ్రంధాలు, దైవ ప్రవక్తలు దీని గురించే హెచ్చరిస్తూనే వున్నారు. మనిషి విశ్వసించి సత్కార్యములు చేయని పక్షములో అతడు పరలోకములో పెద్ద శిక్షకు గురౌతాడు.

إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَتَوَاصَوْا بِالْحَقِّ وَتَوَاصَوْا بِالصَّبْرِ

(3) ఇల్లల్ లజీన ఆమనూ వ అమిలుస్ సాలిహాతి వ తవాసవ్ బిల్ హఖ్ఖి వ తవాసవ్ బిస్ సబ్ర్

*కాని విశ్వసించి, సత్కార్యాలు చేసేవారు మరియు ఒకరికొకరు సత్యాన్ని బోధించుకునేవారు మరియు ఒకరికొకరు సహనాన్ని (స్థైర్యాన్ని) బోధించుకునే వారు తప్ప.*

మనిషి నరకము నుండి రక్షింపబడి స్వర్గానికి వెళ్ళాలంటే కేవలం తాను సత్కార్యాలు చేసుకుంటే సరిపోదు, తనకు సాధ్యమైనంత వరకు ఇతరులకు కూడా హిత బోధ చేస్తూ వుండాలని, నిగ్రహము పాటించమని ప్రేరేపిస్తూ వుండాలని పై వచనము ద్వారా అర్థమౌతుంది. ఇక దివ్య ఖుర్ఆన్ పరిభాషలో "సబర్" నిగ్రహం, సహనం అంటే దేవుని ఆజ్ఞలకు విరుద్ధమైన, అధర్మమైన కోరికలను అదిగమించడం, వాటిని అణగదొక్కడం అలాగే ఆటంకాలు, విపత్తులు ఎదురైనప్పుడు దేవుని విధికి వ్యతిరేకముగా మాట్లాడకుండా దేవుని నిర్ణయమే సరైనదని దాన్ని ఓర్పుతో సహించడాన్ని సబర్ అంటారు. అలాగని విపత్తుల నుండి బైటపడడానికి ధర్మ మార్గములో తమ వంతు కృషి చేయడం "సబర్" (సహనం/నిగ్రహం) కు వ్యతిరేకము కాదు. "సబర్" కు సంబంధించి మరింత వివరణ సురే ఆలే ఇమ్రాన్ చివరి వచనములో రానున్నది. ఇన్‌షాల్లాహ్.[1]

**పాఠము:** ఈ సూరాలో 2 ముఖ్యమైన పాఠాలు వున్నాయి.

حكم اللَّه تعالى بالوعيد الشديد لأنه حكم بالخسارة على جميع الناس
إلا من كان آتيا بأشياء أربعة أو متصفا بصفات أربع،

1. ఎవరిలోనైతే నాలుగు తత్వాలు వుంటాయో వారే వాస్తవంగా లాభములో వున్నారు. అ) విశ్వాసము గలవారు, ఆ) సత్కార్యములు చేసేవారు, ఇ) ఇతరులకు హిత భోధ చేసేవారు మరియు ఈ) అయుక్తమైన, ధర్మ విరుద్ధమైన కోరికలకు దూరంగా వుండాలని, దేవుని విధికి కట్టుబడి వుండాలని ఇతరులను కూడా ప్రేరేపించే వారు.

الإنسان وإن ربح الثورة الكبيرة والمال الوفير،
فهو في خسارة محققة، إن لم يعمل للآخرة عملا طيبا صحيحا.

2. వీరు తప్ప ఇక మిగిలిన వారందరూ ఇహలోకములో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా వాస్తవంగా వారు నష్టములోనే వున్నారు.[2]

ఇమామ్ షాఫయీ (ర.అ) గారు ఇలా అంటుండే వారు: మానవులు కేవలం ఈ ఒక్క సూరహ్‌లో మనస్సు పెట్టి ఆలోచిస్తే చాలు. అదే అతడి ఇహపర లోకాల సాఫల్యానికి సరిపోతుంది. ఒక వేళ అల్లాహ్ ఈ ఒక్క సూరహ్‌ను మాత్రమే అవతరింపజేసినా అది సకల మానవాళికి ఋజుమార్గము చూపేందుకు సరిపోయేది. ఎందుకంటే పూర్తి ఖుర్ఆన్ శారాంశము ఇందులో వుంది.[3]

---

1. మూలం: "ఆసాన్ తర్జమహ్ ఖుర్ఆన్" ముఫ్తీ తఖీ ఉస్మానీ; 2. అత్ తఫ్‌సీరుల్ మునీర్; 3. ఇబ్నే కసీర్.

మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తమ బోధనల్లో విశ్వాసం తరువాత 'నైతికత' పైనే ప్రధానంగా దృష్టిపెట్టారు. విశ్వమానవ కళ్యాణం కోసం దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ బోధించిన ఉపదేశాల్లో 'సత్ ప్రవర్తన' అత్యంత ప్రాముఖ్యం కలిగిన అంశం. కనుక మనిషి సత్‌ప్రవర్తన కలిగి ఉండి, దుష్‌ప్రవర్తనకు దూరంగా ఉండడం తప్పనిసరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ప్రభవన ఉద్దేశ్యాన్ని ప్రస్తావిస్తూ పవిత్ర ఖుర్‌ఆన్ తెలిపిన కారణాల్లో "వారి ఆత్మలను పరిశుద్ధమొనర్చేవారు" (వ యుజక్కీహిమ్) అని చెప్పడం జరిగింది. ఈ ఆత్మ పరిశుద్ధతలో మానవుల నడవడికను, నైతికతలను సంస్కరించడమన్నది ప్రత్యేక ప్రాముఖ్యం కల అంశం. అనేక హదీసు గ్రంధాలలో స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు "నేను నైతిక సంస్కరణ కొరకే పంపబడ్డాను" అని సెలవిచ్చారు. అంటే, మానవుల ప్రవర్తనను, వారి నడవడిని సంస్కరించడమే నా ప్రభవన ప్రధాన ఉద్దేశ్యం, నా కార్యక్రమాలలో ఇదొక ప్రత్యేక ప్రాముఖ్యం కలిగిన అంశం అని చెప్పడం అన్నమాట. ఇది వాస్తవం కూడా ! ఎందుకంటే మానవ జీవితం, జీవిత పరిణామాలలో ప్రవర్తనకే అత్యాధిక ప్రాముఖ్యం వుంది. మానవుడి ప్రవర్తన బాగుంటేనే, అతడి జీవితం కూడా ప్రశాంతంగా, సంతృప్తిగా, సుఖసంతోషాలతో గడుస్తుంది. అతని ఉనికి ఇతరులకు కూడా కారుణ్య ప్రదాయిని అవుతుంది.

దీనికి భిన్నంగా, ఒకవేళ మానవుని నైతికతా విలువలు సక్రమంగా లేకపోతే స్వయంగా అతడి జీవితంలోనూ ప్రశాంతత, సుఖసంతోషాలు కరువైపోతాయి. అతని సంబంధీకుల జీవితాల్లోనూ శాంతి, సంతృప్తులు ఉండవు. ఇవి సత్ ప్రవర్తన, దుష్‌ప్రవర్తనలకు ఇహలోకంలో వెంటనే లభించే నగదు పరిణామాలు. ఇవి నిత్య జీవితంలో మన అనుభవంలోకి వస్తుంటాయి కూడా. కాని మరణాంతరం లభించే శాశ్వత జీవితంలో వీటి ఫలితాలు ఇంతకంటే ఎక్కువ స్థాయిలో మన ముందుకు రాబోతున్నాయి. పరలోకంలో సత్ ప్రవర్తనల ఫలితం అనంతమైన దైవప్రసన్నత మరియు స్వర్గం అయితే, దుష్‌ప్రవర్తనల ఫలితం దేవుని ఆగ్రహం మరియు భగ భగ మండే నరకాగ్నే అవుతుంది. (అల్లాహ్ మనందరిని రక్షించుగాక !)

ప్రవర్తన, నడవడికి సంబంధించిన విషయంలో హదీసు గ్రంథాల్లో నిక్షిప్తమై ఉన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ప్రవచనాలు రెండు రకాలుగా వున్నాయి. ఒకటి వారు సూత్రప్రాయంగా ఎంతో ప్రాముఖ్యతనిచ్చి ఉపదేశించిన నైతిక విలువలు. వీటి ప్రాముఖ్యతను, వైశిష్ట్యాన్ని, అసాధారణ పుణ్యఫలాలను, వాటి ద్వారా ఒనగూడే పరలోక సాఫల్యాలను ఆయన విశదీకరించారు. రెండవది, కొన్ని ప్రత్తేక సత్‌ప్రవర్తనలు, నైతిక విలువలు కలిగి ఉండాలని, ప్రత్యేక సుగుణాలను అవలంభించాలని, అలాగే కొన్ని దుష్‌ప్రవర్తనలకు దూరంగా వుండాలని ఉద్బోధించారు.

ముందుగా మేము ప్రవక్త మహనీయుల వారు ఉపదేశించిన మొదటి రకం హదీసులను ఇక్కడ పొందపరుస్తున్నాము.

عن عبد اللّٰہ بن عمرو قال قال رسول اللّٰہ ﷺ ان من خیارکم احسنکم خلقاً

*"మీలో సత్ ప్రవర్తన కలిగిన వారే అందరికంటే ఉత్తములు" అని దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు సెలవిచ్చారని హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అమ్ర్ (రజియల్లాహు అన్హు) గారు ఉల్లేఖించారు.*[1]

عن ابی ھریرۃ رضی اللہ عنہ قال قال رسول اللّٰہ ﷺ اکمل المؤمنین ایماناً احسنھم خلقاً

*దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబూ హురైరా (రజియల్లాహు అన్హు) గారు తెలిపారు: "నీతి నిజాయితీల్లో ఉత్తమమైన నడవడిక కలవారే విశ్వాసుల్లో పరిపూర్ణ విశ్వాసులు".*[2]

సంగ్రహణం:

అంటే విశ్వాసానికి నైతికతలకు ఒక విధమైన అవినాభావ సంబంధము వుంది. ఎవరి విశ్వాసమైతే పటిష్టంగా ఉంటుందో, వారి ప్రవర్తన కూడా తప్పనిసరిగా ఉత్తమమైనదిగానే ఉంటుంది. అదేవిధంగా ఎవరి ప్రవర్తన అత్యుత్తమంగా ఉంటుందో, వారి విశ్వాసము కూడా అంతే అత్యుత్తమ స్థాయిలో వుంటుందన్నమాట.

عن ابی الدرداء رضی اللہ عنہ عن النبی ﷺ قال

ان اثقل شیئٍ یوضع فی میزان المؤمن یوم القیامۃ خلق حسن

*హజ్రత్ అబూ దర్‌దా (రజియల్లాహు అన్హు) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ప్రవచనాన్ని ఇలా ఉల్లేఖించారు: "ప్రళయం రోజున విశ్వాసి కర్మల త్రాసులో తూయబడే వాటన్నిటిలోకెల్ల బరువైనది అతని నైతికత".*[3]

عن رجل من مزینۃ قالوا یا رسول اللّٰہ

---

1. బుఖారీ, ముస్లిం; 2. అబూ దావూద్, దారిమి; 3.అబూ దావూద్, తిర్మిజీ

ماخیرما اعطی الانسان؟قال الخلق الحسن

*"దైవ ప్రవక్తా ! మానవునికి అనుగ్రహించబడిన వాటిలో అన్నిటి కంటే ఉత్తమమైనది ఏది?" అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుచరులలో కొంత మంది వారిని ప్రశ్నించగా "మానవునికి అనుగ్రహించబడిన వాటన్నిటిలో ఉత్తమమైనది మంచి నడవడిక (సత్ ప్రవర్తన)" అని మహనీయులు సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు జవాబు ఇచ్చినట్లు 'ముజైనా' తెగకు చెందిన ఒక వ్యక్తి తెలిపాడు.*

సంగ్రహణం:

అంటే, విశ్వాసం, విధులకంటే కూడా మంచి నడవడిక, నీతి నిజాయితీల స్థాయే గొప్పదని ఈ హదీసులకు అర్థాలు తీయడం సరికాదు. దైవ ప్రవక్త సంబోధితులైనటువంటి ఆయన అనుచరుల బోధన, శిక్షణల వల్ల కూడా ఇస్లాం ధర్మములో ఈమాన్, తౌహీద్‌లదే అత్యున్నత స్థాయి అని అర్థమౌతుంది. దాని తరువాతనే విధుల స్థాయి. దాని తరువాత జీవితంలోని మిగతా అంశాలు. వీటిలో కూడా వివిధ కారణాల వల్ల కొన్నిటికి కొన్నిటిపై ఆధిక్యత, ప్రత్యేకతలు ప్రాప్తమవుతాయి. వీటిలో సత్‌ప్రవర్తనల స్థాయి నిస్సందేహంగా గొప్పది. మానవుల సాఫల్యసిద్ధికి, దైవప్రసన్నతకు సత్‌ప్రవర్తనల పాత్ర అత్యంత ప్రధానమైనది.

عن عائشة قالت سمعت رسول اللّٰه ﷺ يقول
ان المؤمن ليدرک بحسن خلقه درجة قائم الليل وصائم النهار

*ఒక విశ్వాసి తన సత్‌ప్రవర్తన, నీతి నిజాయితీలతో రాత్రంతా నఫిల్ నమాజులు, పగలంతా ఉపవాసవ్రతం పాటించే వారి స్థాయిని పొందగలడని దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ సెలవిస్తూ ఉండేవారని హాజ్రత్ ఆయిషా సిద్దీఖా (రజియల్లాహు అన్‌హా) గారు తెలిపారు.*

సంగ్రహణం:

అంటే, దైవ విశ్వాసి అయిన ఒక దాసుడు విశ్వాసం మరియు ఆచరణల్లో సత్యవంతుడై వుండి, నీతి నిజాయితీల భాగ్యం కూడా అతనికి ప్రాప్తమైతే, అతడు ఎక్కువగా నఫిల్ నమాజులు చేయకపోయినా, నఫిల్ ఉపవాసాలు పాటించకపోయినా తన సత్‌ప్రవర్తనల కారణంగా అత్యధికంగా నఫిల్ నమాజులు, నఫిల్ రోజాలు పాటించేవారి స్థాయిని పొందగలడని అర్థం.

పైన పేర్కొనబడిన ఈ హదీసులన్నిటి వెలుగులో సత్‌ప్రవర్తన, నైతికతకు ఇస్లాంలో ఎంత ప్రాముఖ్యత వుందో అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు. అల్లాహ్ మనందరికి ఉత్తమ ప్రవర్తన ప్రసాదించుగాక. వచ్చే సీర్షికలో సత్‌ప్రవర్తన మరియు దుష్‌ప్రవర్తన దేన్ని అంటారో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహితోక్తుల వెలుగులో చూద్దాం. (ఇన్‌షాల్లాహ్)

---

బైహఖీ ఫీ షుఅబిల్ ఈమాన్; అబూదావూద్;

"వాస్తవానికి దైవ ప్రవక్త [జీవితంలో] మీ కొరకు ఉత్తమమైన ఆదర్శము వుంది".
(సూరే అహ్‌జాబ్: 33: 21)
ఆదర్శమూర్తి
ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్)
ఈ సంచికలో: మదీనా వలస వెళ్ళిన తరువాత వివిధ వర్గాల వారు దైవప్రవక్త [స] గారి సన్నిధి లోకి వచ్చి ఇస్లాం స్వీకరించిన పలు వృత్తాంతాలు.

## ఈ ముఖారవిందం నిజమైనదే

హుయే బిన్ అఖ్‌తబ్ గారి తమ్ముడు యాసిర్ బిన్ అఖ్‌తబ్. ఇతడు తన మతానికి చెందిన ఒక పెద్ద జ్ఞాని. అందరికంటే ముందు ఇతడే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి దగ్గరకు వచ్చాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మాటలు విని ప్రభావితుడై వారి మతస్థులకు నచ్చ చెప్పసాగాడు. కాని వాళ్ళు ఆయన మాటలు వినలేదు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి దగ్గరకు ఒక యూదు జ్ఞాని వచ్చాడు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సూరహ్ యూసుఫ్ చదువుతున్నారు. ఖురాన్ విన్న అతడు ప్రభావితుడై తన వారి దగ్గరకు వెళ్ళి వారికి నచ్చ చెప్పాడు. వారిలోని చాలా మందితో పాటు వచ్చి ఇస్లాం స్వీకరించాడు.

అబ్దుల్లాహ్ బిన్ సలామ్ (రజియల్లాహు అన్హు) ఇస్లాం స్వీకరించే ముందు ఆయనను హుసేన్ అని పిలిచేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎప్పుడు వస్తారని ఎదురు చూసేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు వచ్చిన తరువాత వచ్చి చూడగానే "ఈ ముఖారవిందం నిజమైనదే" అని మనఃస్సాక్షిగా అన్నారు. ఆయన ఇస్లాం స్వీకరించి ఇంటికి వెళ్ళారు. ఇంట్లో వాళ్ళకు కూడా ఇస్లాం గురించి వివరించి, వారిని కూడా ఇస్లాం లోనికి ఆహ్వానించాడు.

హజ్రత్ సల్మాన్ ఫార్సీ (రజియల్లాహు అన్న్హు) క్రీస్తు మతస్థుడు. ఈయనకు అల్లాహ్ చాలా పెద్ద జీవితం ప్రసాదించాడు. కొంతమంది ఈయన క్రీస్తు కాలం నుంచి ఉన్నారని చెబుతారు. ఈయన కూడా అన్ని సంవత్సరాల నుండి ఆఖరి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గురించి వేచియున్నారు. ఆయన వస్తారనే మదీనాలో ఉండసాగారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మదీనా వచ్చిన తరువాత ఆయన దగ్గరకు వెళ్ళి, ఆయన ముందు కూర్చుని ఆయనను గమనించారు. తరువాత ఆయన వెనక్కి వెళ్ళి కూర్చున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఉద్దేశ్యం అర్థం చేసుకుని తాము కప్పుకున్న బట్టను పక్కకు జరిపారు.
అప్పుడు హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజియల్లాహు అన్హు), ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వీపు మీద ఉన్న మొహరే నుబువ్వత్‌ను గౌరవార్థం ముద్దు పెట్టుకున్నారు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి తన జీవిత విశేషాలను వివరించి, ఇస్లాం స్వీకరించారు.

## ఈర్ష్య

అబ్దుల్లాహ్ ఇబ్నే సలామ్ మరియు మైమూన్ బిన్‌యామీన్ (రజియల్లాహు అన్‌హుమా) యూదు మతానికి చెందిన పెద్ద జ్ఞానులు. వీరు ఇస్లాం స్వీకరించిన తరువాత ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో, "ఓ ప్రవక్త! మీరు మా వారి దగ్గరకు వెళ్ళి మా గురించి అడగండి. మేము ఇస్లాం స్వీకరించిన విషయాన్ని వారికి చెప్పకండి" అని అన్నారు.
ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు యూదులందరినీ ఒక చోటకు రప్పించి, వీరిరువురి గురించి అడిగారు. అప్పుడు వారందరూ ఒక్క మాటగా, వారిరువురూ పెద్ద జ్ఞానులని, మంచి వారని మరియు వారి పెద్దలు కూడా మంచి వారని జవాబిచ్చారు. ఇది విన్న వారిరువురూ బయటకు వచ్చి, "మేము, ఈయన అల్లాహ్ పంపిన ప్రవక్త అని సాక్షము చెబుతాము" అని అన్నారు. అప్పుడు యూదులందరూ, "వీరు మరియు వీరి పెద్దలు అందరూ చెడ్డవారు" అని ఈర్షతో సహించలేక అన్నారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒకసారి యూదులను ఉద్దేశించి, "మీకు మీలో ఎవరి మీద నమ్మకం వుంది? ఎవరి మీదనైతే నమ్మకము వుందో వారు కనక నేను ప్రవక్తనని ఒప్పుకుంటే మీరు కూడా ఒప్పుకుని అల్లాహ్ చెప్పినట్లు జీవితం గడుపుతారా?" అని అడిగారు. అప్పుడు వారందరూ మైమూన్ బిన్‌యామీన్ పేరు చెప్పారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మైమూన్ బిన్‌యామీన్ ను పిలిపించారు. ఆయన వచ్చి వీరే ఆఖరి ప్రవక్త అని ఒప్పుకున్నారు. అది విన్న యూదులు ఆయనను తప్పు బట్టి అతని మాటలను పట్టించుకోలేదు.
ఆఖరకు చెప్పేదేమిటంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మదీనా వచ్చిన తరువాత యూదులందరూ వచ్చి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో కలిసి మాట్లాడి, అల్లాహ్ పంపిన దైవ గ్రంధాలలో వివరింపబడిన గుర్తులను, పోలికలను గమనించి కొందరు అదృష్టవంతులు ఇస్లామ్ స్వీకరించేవారు. మరికొందరు దురదృష్టవంతులు, ఇస్లాం సరైన మతం అని తెలిసినా ఇస్లాంను స్వీకరించేవారు కారు. (మయ్ యజ్‌లిలిల్లాహు ఫలా హాదియ లహూ)

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మస్జిదు

హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ (రజియల్లాహు అన్‌హూ) గారి ఇంటికి దగ్గరగా ఒక ఖాళీ స్థలము ఉండేది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ స్థలంలో ఒక మసీదు నిర్మించాలని అనుకున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఆదేశాల మేరకు హజ్రత్ అబూ బకర్ రజియల్లాహు అన్‌హూ గారు ఆ స్థలాన్ని వెలకట్టి, తన డబ్బుతో కొని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికిచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, వారి అనుచరులు కలసి మసీదును మట్టి గోడలతో, ఖర్జూరం యొక్క మండలతో (ఆకులతో) మరియు చెక్క స్థంభాలతో 12 రోజుల్లో కట్టారు. దీని ప్రక్కనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ భార్యల కొరకు వేరువేరుగా గదులు కట్టించారు.

వీటి నిర్మాణం పూర్తి అయిన తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ (రజియల్లాహు అన్హూ) గారి ఇంటి నుండి ఇక్కడికి తమ ఇంటిని మార్చారు. తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నే అబూ బకర్ (రజియల్లాహు అన్హుమా) ను పంపించి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ భార్యా పిల్లలను మదీనాకు పిలిపించారు.

## మసీదు గారి ఆస్థానం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఆ మసీదునే తమ ఆస్థానముగా మరియు ఒక ఖర్జూరపు మండతో చేయబడిన చాపనే సింహాసనముగా, ఇస్లాం పాలనకు పునాదిగా వేయసాగారు. ఇక్కడ నుండే వివిధ చక్రవర్తులకు ఇస్లాం ఆహ్వాన లేఖలు పంపించారు. ఈ న్యాయస్థానము లోనే తగువులకు ఇస్లాం న్యాయ పరమైన తీర్పులు చెప్పేవారు. ఇక్కడ నుండే అందరికీ జ్ఞానాన్ని పంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడే అల్లాహ్ ను స్మరిస్తూ ప్రార్ధనలు చేసేవారు.

ఇక్కడే ఇస్లాం యొక్క రక్షణ కవచాలకు (సైనికులకు) శిక్షణ ఇచ్చేవారు. ఈ మసీదు ఆవరణలోని ఒక బండే అనాధలకు మరియు ఈ లోకంలో అన్నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారే అయిన వారికి ఇల్లయింది.

ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మసీదు అల్లాహ్ యొక్క ప్రార్ధనలు చేసే మందిరమే కాక ఇస్లామీ రాజ్యాంగ కేంద్ర కార్యాలయంగా కూడా పనిచేయ సాగింది.

**ఇదారా అష్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్** నుండి తెలుగూ, హిందీ, ఉర్దూ, ఇంగ్లిష్ భషలలో ప్రచురింపబడే ప్రామాణిక మైన ధార్మిక పుస్తకాలు చదవండి.

పుస్తకాలు ఆర్డర్ చేయడానికి లేదా మరిన్ని వివరాలు తెలుసుకొవడానికి ఉత్తరము వ్రాయండి లేదా ఫోన్ చేయండి:

☎ 040-24070681; 9030557865

Facebook.com/idaraashrafululoom నుండి కూడా ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## ఒక ఘోర పాపం

**"స్వర్గం తల్లి చెరణాలలో వుంది"**



"తండ్రి స్వర్గపు ముఖద్వారం వంటివాడు. దాన్ని నువ్వు పరిరక్షించుకుంటావో, నాశనం చేసుకుంటావో నీ ఇష్టం"

## తల్లిదండ్రుల పట్ల అవిధేయతే చూపవీడం

దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నారు:

وَقَضَى رَبُّكَ أَلَّا تَعْبُدُوا إِلَّا إِيَّاهُ وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا إِمَّا يَبْلُغَنَّ عِنْدَكَ الْكِبَرَ

أَحَدُهُمَا أَوْ كِلَاهُمَا فَلَا تَقُلْ لَهُمَا أُفٍّ وَلَا تَنْهَرْهُمَا وَقُلْ لَهُمَا قَوْلًا كَرِيمًا

وَاخْفِضْ لَهُمَا جَنَاحَ الذُّلِّ مِنَ الرَّحْمَةِ وَقُلْ رَبِّ ارْحَمْهُمَا كَمَا رَبَّيَانِي صَغِيرًا

అనువాదం: "మీరు కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించాలని, తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించాలని, ఒకవేళ వారిలో ఒక్కరు లేదా ఇద్దరూ వృద్ధాప్యానికి చేరుకునట్లైతే మీరు వారిని 'ఉఫ్' అని కూడా అనకూడదని, వారిని కసురుకోకూడదని, వారితో మృదువుగా మాట్లాడాలని మరియు వారి కొరకు వినమ్రతతో మీ చేతులను ఎత్తి, "ఓ మా ప్రభువా ! వీరు ఏ విధంగానైతే నా పసితనంలో నా పై కరుణ చూపి నన్ను పెంచారో అదే విధంగా నీవు వారి పట్ల కరుణ చూపు" అని ప్రార్థించాలని అల్లాహ్ నిర్ణయించాడు."

పసితనంలో మీ వల్ల మీ తల్లిదండ్రులకు కష్టం కలిగినప్పటికీ వారు ఆ కష్టాలను ఎంతో సంతోషముతో భరించడమే కాకుండా మీ దీర్ఘాయుష్షు కోసం ప్రార్థిస్తే, నేడు దానికి విరుద్ధంగా వారి వృద్ధప్యం కారణంగా మీకు ఏ చిన్న కష్టం కలిగినా కోపంతో చిందులు త్రొక్కుతూ ఈ ముసలివాళ్ళు చనిపోతే బాగుండు అని కోరుకోవడం ఎంతో దయనీయమైన, విచారకరమైన విషయం.

మరొక చోట అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు:

أَنِ اشْكُرْ لِي وَلِوَالِدَيْكَ إِلَيَّ الْمَصِيرُ

అనువాదం: "నా పట్ల మరియు మీ తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత చూపండి. మీరంతా నా వద్దకే మరలిరావలసియున్నది."

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు అన్హుమా గారు ఈ విధంగా తెలియజేసారు:

"దివ్య ఖుర్ఆన్ లో మూడు వాక్యాలు మూడు జత అంశాలకు సంబంధించి ఉన్నాయి. ఒకవేళ ఆ అంశాల జతలో ఒక దానిని ఆచరించి మరొకదానిని ఆచరించకపోయినట్లైతే ఆ ఆచరణ స్వీకరించబడదు. ఆ మూడు వాక్యాలు ఇవి:

أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ

1) అతీ ఉల్లాహ వ అతీఉర్ రసూల్ (అల్లాహ్ కు, వారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కు విధేయత చూపండి.),

وَأَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ

2) వ అకీముస్ సలాత వ ఆతుజ్ జకాత (నమాజు స్థాపించండి, జకాతు ఇవ్వండి) మరియు

أَنِ اشْكُرْ لِي وَلِوَالِدَيْكَ

3) అనిష్కుర్లీ వలివాలిదైక (నా పట్ల మరియు మీ తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత చూపండి.) కాబట్టి ఒకవేళ ఒక వ్యక్తి అల్లాహ్ కు విధేయుడై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కు అవిధేయుడయినట్లయితే అతడి ఆచరణ స్వీకరించబడదు. అదే విధంగా నమాజ్ చదివినప్పటికీ జకాత్ (విధిదానం) చెల్లించనట్లయితే కూడా అతడి ఆచరణ స్వీకరించబడదు. అదేవిధంగా అల్లాహ్ కు కృతజ్ఞతలు చూపుతూ తల్లిదండ్రుల పట్ల కృతఘ్నత చూపినట్లయితే కూడా అతడి ఆచరణ స్వీకరించబడదు."

అందుకే దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా పేర్కొన్నారు:

"తల్లిదండ్రుల సంతోషంలోనే అల్లాహ్ సంతోషం దాగియున్నది. ఒకవేళ తల్లిదండ్రులకు కోపం తెప్పిస్తే అల్లాహ్ సైతం ఆగ్రహోదగ్రుడౌతాడు."

ఒక పర్యాయం దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన సహచరులను ఉద్దేశించి ఇలా పలికారు: "మీకు అన్నిటికంటే పెద్ద పాపాల గురించి తెలియజేయనా?" ఆ తర్వాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా పలికారు: "అల్లాహ్ తో ఇతరులను సాటి కల్పించడం (షిర్క్) మరియు తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపడం, వారి హక్కులను కొల్లగొట్టడం." ఈ హదీసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపడాన్ని దేవునికి సాటికల్పించడం అనే పాపంతో కలిపి చేప్పారు. అనగా ఈ రెండూ ఎంతటి ఘోరమైన పాపాలో అర్థం చేసుకోవచ్చు.

బుఖారీ, ముస్లింలో ఇలా ఉన్నది: "మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా పేర్కొన్నారు: తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపే వ్యక్తి, చేసిన మేలును మాటిమాటికీ గుర్తు చేసే వ్యక్తి మరియు మద్యం సేవించే వ్యక్తి స్వర్గంలోకి (తమ శిక్షను అనుభవించకుండా) ప్రవేశించలేరు."

దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఒక పర్యాయం ఈ విధంగా శపించారు: "తల్లిదండ్రుల హక్కులను కొల్లగొట్టే వ్యక్తిని అల్లాహ్ నాశనం చేయుగాక ! తండ్రిని తిట్టే వ్యక్తిని అల్లాహ్ నాశనం చేయుగాక ! తల్లిని తిట్టే వ్యక్తిని అల్లాహ్ నాశనం చేయుగాక !".

మానవుడు చేసే పాపాలకు వెంటనే శిక్ష విధించకుండా ఉపేక్షించినప్పటికీ తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపే వ్యక్తికి అల్లాహ్ ఇహలోకం లోనే శిక్షను విధిస్తాడు అని హదీసులో వున్నది. అయితే పశ్చాత్తాపంతో క్షమించమని అల్లాహ్ ను వేడుకున్న వ్యక్తిని అల్లాహ్ తప్పక క్షమిస్తాడు.

కఅబ్ అహ్బార్ (రజియల్లాహు అన్హు ఈ విధంగా పేర్కొన్నారు: తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపే వ్యక్తిని వెంటనే శిక్షించేందుకు గాను అతడి ఆయుష్షును అల్లాహ్ తగ్గించేస్తాడు. అదే విధంగా తల్లిదండ్రుల పట్ల విధ్యేయుడిగా మెలిగే వ్యక్తి మరిన్ని మంచి కార్యాలు చేసుకోగలిగేందుకు గాను అల్లాహ్ అతడి ఆయుష్షును పెంచేస్తాడు.

ఒక సారి హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు గారు ఒక వ్యక్తి తన తల్లిని భుజాలమీద మోసుకుంటూ కాబా గృహ ప్రదక్షణ చేస్తుండగా చూసారు. ఆ వ్యక్తి హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు ను ఇలా ప్రశ్నించాడు: "నేను నా తల్లి హక్కును సంపూర్ణంగా నెరవేర్చినట్లేనా?" అందుకు సమాధానంగా హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు గారు ఇలా పలికారు: "లేదు, ఆమె హక్కు నుండి కనీసం ఒక్క వంతు కూడా మీరు నెరవేర్చలేదు. అయినప్పటికీ ఆమెతో మంచిగానే వ్యవహరిస్తున్నావు. ఈ చిన్న కార్యానికి కూడా అల్లాహ్ నీకు పరలోకంలో గొప్ప ప్రతిఫలాన్నే ప్రసాదిస్తాడు."

తల్లి పాదాల క్రింద స్వర్గం ఉన్నదని ఒక హదీసులో చెప్పబడింది. "తండ్రి స్వర్గం యొక్క ముఖద్వారం వంటివాడు. దానిని నీవు పరిరక్షించుకుంటావో, నాశనం చేసుకుంటావో నీ ఇష్టం" అని మరొక హదీసులో చెప్పబడింది.

హజ్రత్ అబూ బకర్ బిన్ అబీ మర్యం (రజియల్లాహు అన్హు గారు ఈ విధంగా పేర్కొన్నారు: తల్లిదండ్రులను కొట్టిన వ్యక్తిని చంపేయాలని దైవగ్రంథమైన తౌరాత్ లో నేను చదివాను.

తన తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపకుండా నమాజ్, రోజా, జకాత్ వరియు హజ్ లను సక్రమంగా ఆచరించిన వ్యక్తి పరలోకంలో నబియ్యీన్, "సిద్దీఖీన్", "షుహదా", మరియు "సాలిహీన్" సహచర్యంలో ఉంటాడని ఒక హదీసులో దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ తెలిపారు.

దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా పేర్కొన్నారు: మేరాజ్ ప్రయాణంలో ఒక మానవ సమూహం, ముఖం ఆధారంగా నరకాగ్నిలో వ్రేళాడదీయబడి ఉండటాన్ని నేను చూసి దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అలైహిస్సలామ్) ను వారు ఎవరు? అని ప్రశ్నించాను. దానికి వారిలా సమాధానమిచ్చారు: "వారు ఇహలోకంలో తమ తల్లిదండ్రులను నిందిస్తూ మాట్లాడేవారు."

*వృత్తాంతము: దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కాలంలో అల్ఖమహ్ అనే ఓ సహాబీ (దైవ ప్రవక్త సహచరులు) ఉండేవారు. ఆయన ఎన్నో సత్కార్యాలలో పాలుపంచుకునేవారు మరియు ఎక్కువగా దైవారాధనలోనే వుండేవారు. ఆయన ఒకసారి అనారోగ్య స్థితిలో మరణానికి చేరువయ్యారు. ఆయన భార్య తన భర్త ఆఖరి ఘడియల్లో ఉన్నారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కు కబురు పంపారు. దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వెంటనే సుహైబ్, హజ్రత్ అమ్మార్ మరియు హజ్రత్ బిలాల్ (రజియల్లాహు అన్హుమ్) ను ఆయన వద్దకు వెళ్ళి కలిమహ్ పఠించమని పురమాయించవలసిందిగా ఆదేశించారు. వారు వెళ్ళి హజ్రత్ అల్ఖమహ్ (రజియల్లాహు అన్హు) ను కలిమహ్ పఠించవలసిందిగా సూచించారు. అయితే ఆయన కలిమహ్ ను పఠించలేకపోవడాన్ని గమనించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కు కబురు చేశారు. అప్పుడు దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు "వారి తల్లిదండ్రులలో ఎవరైనా సజీవులుగా ఉన్నారా? అని ప్రశ్నించారు. వారి తల్లి బ్రతికేవున్నారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి తెలియజెయబడింది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఆమెను పిలిపించి "తల్లీ ! నీ కుమారుడు ఎలాంటివాడు? నీతో అతడు ఎలా వ్యవహరించేవాడు?" అని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా ఆమె ఇలా పలికింది: "నా కుమారుడు క్రమము తప్పకుండా నమాజు చదివేవాడు, రంజాన్ నెలలో ఉపవాసాలు వుంటాడు, చాలా దానధర్మాలు చేస్తుంటాడు. కాని నాకు వాడంటే గిట్టదు. ఎందుకంటే నా విషయంలో వాడు తన భార్యకు అధిక ప్రాముఖ్యతనిచ్చేవాడు. ఇది విని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా పలికారు: అల్ఖమహ్ తల్లి అతని పట్ల అసంతృప్తితో ఉన్న కారణంగానే ఆయన తన ఆఖరి ధశలో కలిమహ్ ను పఠించలేకపోతున్నాడు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు హజ్రత్ బిలాల్ రజియల్లాహు అన్హు గారిని ఇంధనము తీసుకురమ్మని ఆదేశించారు. ఇది విన్న ఆ వృధ్ధురాలు "ఆ ఇంధనము తో మీరు ఏం చేస్తారు?" అని ప్రశ్నించింది. దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారు "నీ కుమారుడిని దీనితో కాల్చేస్తాను" అని సమాధానమిచ్చారు. అది విని భయకంపితురాలై ఆ వృధురాలు "ఓ దైవ ప్రవక్తా ! నేను దీన్ని యలా సహించగలను?" అని పలికింది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు: "దైవం విధించే శిక్ష ఇంతకంటే ఘోరంగా వుంటుంది, కాబట్టి నీ కుమారుడిని క్షమించి అతడితో సంతుష్టురాలివయిపో. లేకుంటే నీ ఆగ్రహం కారణంగా అతడి నమాజు, రోజహ్ మరియు దానధర్మాలు అతడిని దేవుని శిక్ష నుండి ఏమాత్రము తప్పించలేవు." అప్పుడు ఆ వృధురాలి ఇలా పలికింది: "ఓ దైవ ప్రవక్తా ! నేను అల్లాహ్‌ను, దైవదూతలను మరియు ఇక్కడ హాజరైనవారందరినీ సాక్షులుగా ఉంచి నా కుమారుడిని క్షమిస్తున్నట్లుగా ప్రకటిస్తున్నాను." అప్పుడు దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు హజ్రత్ అల్ఖమహ్ రజియల్లాహు అన్హు గారి నోటి వెంట కలిమహ్ ఉచ్చరించబడుతున్నదో లేదో తెలుసుకొని రమ్మని పురమాయించారు. హజ్రత్ బిలాల్ రజియల్లాహు అన్హు గారు హజ్రత్ అల్ఖమహ్ రజియల్లాహు అన్హు గారి వద్దకు వెళ్ళగా ఆయన నోటి నుంచి పవిత్రమైన కలిమహ్ పదాలు ఉచ్చరించబడుతున్నాయి. అప్పుడు హజ్రత్*

*బిలాల్ రజియల్లాహు అన్హు గారు అక్కడ హాజరయి ఉన్న ప్రజలను ఉద్దేశించి ఇలా పలికారు: "చూడండి ప్రజల్లారా ! ఈయన తల్లి ఈయన పట్ల సుముఖంగా లేని కారణంగా ఇప్పటి వరకు ఈయన కలిమహ్ పఠించలేకపోయారు. అయితే ఇప్పుడు ఈయన తల్లి ఈయనను క్షమించిన కారణంగా ఇప్పుడు ఈయన కలిమహ్ పఠించగలిగారు." అదే రోజు హాజ్రత్ అల్ఘమహ్ రజియల్లాహు అన్హు గారు పరమపదించారు (మరణించారు). దైవ ప్రవక్త హాజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఆయనను ఖననం చేసేవరకు ఉండి, ఆయన సమాధి వద్ద నిలబడి ఈ విధంగా పేర్కొన్నారు: ఓ అన్సారీలారా ! ఓ ముహాజిర్‌లారా ! బాగా వినండి ! ఎవరైతే మంచిగా వ్యవహరించడంలో మరియు సేవించే విషయంలో తన భార్యకు తన తల్లి కంటే అధిక ప్రాధాన్యతనిస్తాడో అతడి పై దైవదూతలు మరియు ముస్లింలందరి శాపము విరుచుకుపడుగాక ! ఇటువంటి వ్యక్తి యొక్క ఫరజ్ ఆరాధనలు లేదా నఫిల్ ఆరాధనలను అల్లాహ్ స్వీకరించడు. అయితే పశ్చాత్తాప భావంతో తన తల్లిని క్షమాపణ వేడుకోని, ఆమెను సంతృప్తి పరచినట్లైతే అల్లాహ్ తప్పకుండా క్షమిస్తాడు."*

ఈ వృత్తాంతము ద్వారా తల్లి సంతోషములోనే అల్లాహ్ సంతోషము నిబిడీకృతమయి ఉన్నదని, అలాగే తల్లి ఆగ్రహంలోనే అల్లాహ్ ఆగ్రహం కూడా నిబిడీకృతమయి ఉన్నదని అవగతమౌతుంది.

ఈ వృత్తాంతం ద్వారా మనకు ఒక గొప్ప గుణపాఠం కలుగుతున్నది. తల్లిదండ్రుల విషయం ఎంతో నాజూకైనది మరియు ముఖ్యమైనది. ఈ విషయం పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరించడం మూర్ఖత్వానికి నిదర్శనం. ఇంతకు ముందు పేర్కొనబడిన దివ్య ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారా దైవ ప్రవక్త హాజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ దృష్టిలో తల్లిదండ్రుల స్థానం ఎంతో గొప్పదని అర్థమవుతున్నది. మన ప్రస్తుత సమాజములో ఇస్లాం ధర్మానికి చెందిన ఎన్నో కోణాలను నిర్లక్ష్యపరిచినట్లుగానే తల్లిదండ్రుల పట్ల ఉత్తమ రీతిలో వ్యవహరించవలసిన విషయాన్ని కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. భార్యల కారణంగా ఎంతో మంది పురుషులు తమ తల్లులను మానసికంగా ఎంతో దు:ఖానికి గురి చేస్తున్నారు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం ప్రళయదినానికి సంబంధించిన సూచనల్లో ఒక సూచన అని దైవ ప్రవక్త హాజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒక సందర్భంలో పేర్కొన్నారు. అయితే కొంత మంది పురుషులు తమ తల్లిని గౌరవించే నేపంతో తమ భార్యను హింసిస్తూ ఆమె హక్కులను పూర్తిగా కాలరాస్తుంటారు. ఇది కూడా ఏమాత్రం సమన్జసనీయం కాదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు మధ్యస్థ సమాజం అని బిరుదిచ్చారు. అంటే ఏ విషయంలోనూ హెచ్చుతగ్గులకు పాల్పడకుండా మధ్యస్థ రీతిలో వ్యవహరించే సమాజమని భావం. కాబట్టి మనం ప్రతీ ఆచరణలోనూ మధ్యస్థ రీతిలో వ్యవహరిస్తూ ఇస్లామీయ ధార్మిక పండితులను సంప్రదిస్తూ ఉండాలి. అల్లాహ్ మనందరికీ తల్లిదండ్రులను సేవించడానికి సంబంధించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చే సద్బుద్ధిని ప్రసాదించుగాక ! ఆమీన్ !!

---

మూలం: 70 బడే గునాహ్ ఉర్దూ; అనువాదం: అప్రోజ్ అహ్మద్ (ఎడిటర్ ఇస్లాం కాంతి)

# పెళ్ళి ఇస్లామీ పరిభాషలో

ఇస్లాం లో వివాహము చాలా సులభం. కాని మనం ఆనవాయతీలు, సాంప్రదాయాలు, కట్న కానుకలు అంటూ దాన్ని కష్టతరం చేశాము. దీని వల్ల సమాజములో ఎన్నో అనర్ధాలు చోటుచేసుకున్నాయి. వాటిలో ముఖ్యమైన వాటిని రెండు సీర్షికలలో ప్రస్తావించడం జరిగింది. నేటి సీర్షికలో మరో పెద్ద అనర్ధం గురించి ప్రస్తావించడం జరుగుతుంది.

కామోద్రేకం ఎప్పుడైతే మిరుమిట్లు కొలుపుతుందో అప్పుడు మనిషి దాన్ని చల్లబరచడానికి మరియు ఆర్పివేయడానికి తపన పడుతూ వుంటాడు. అప్పుడు మనిషి యొక్క ఆలోచనలు, మనోరధాలు చెల్లాచెదురైపోతాయి. కొద్దిసేపు మనిషి తన తెలివి, బుద్ధి, వివేకం మొత్తాన్ని ఓడిపోయి మోహపరవశుడై పోతాడు. ఇలాంటి సమయంలో తక్వా (ధర్మనిష్ఠ), పవిత్రత మరియు మనసు పరిశుద్ధత సంరక్షణ ఎలా అవుతుందంటే అతని దగ్గర ఆత్మ సంతుష్టి కలిగించే హలాల్ (శాస్త్ర సమ్మతమైన) వస్తువు (అనగా భార్య) వుంటేనే సాధ్యమౌతుంది. దీనితో పాటు అతడిలో దైవభీతి కూడా వుండాలి.

దీనికి వ్యతిరేకంగా అతని దగ్గర భార్య కూడా లేదు, పవిత్రత, ధర్మనిష్ట, దీనితో పాటు పరిస్థితులు కూడా అనుకూలంగా లేవనుకో అతడు అమానుషితమైన మరియు అసభ్యకరమైన దారిలో నడనడానికి ముందడుగు వేస్తాడు. ఈ చెడు అలువాటులలోనే ఒక భయంకరమైన మరియు మనిషి సుఖజీవితాన్ని కోల్పోయే ఒక అలావాటు దాన్ని హస్త ప్రయోగం అని అంటారు.

దీని అలవాటు సర్వసాధారణంగా నిశ్శబ్ధమైన జీవిత స్వభావం మరియు వంటరితనాన్ని ఇష్టపడే యవ్వనపు బిడియం వారికే ఈ అలవాటు తొందరగా అంటుకుంటుంది.

ఎప్పుడైతే వారి కామం ఉద్రేకిస్తుందో అప్పుడు వారు తమరి వీర్యాన్ని తమ చేతులతోనే బయటకు తీసే ప్రక్రియ చేస్తారు. వీరు ఎప్పుడైతే ఈ ప్రక్రియ యొక్క సుఖానికి అలవాటు పడతారో వారు ఎప్పుడు పడితే అప్పుడు, పొద్దునా రాత్రి ఎప్పుడు యవ్వనపు కాంక్ష పుడితే అప్పుడు ఈ చెడు కార్యానికి పాల్పడి ఉపశమనం పొందుతారు. కాని వారికి తెలియని విషయం ఏమిటంటే వారు పొందే ఈ కొద్ది సేపు సుఖం తన జీవితంలో హలాల్ పద్ధతిలో పొందే మొత్తం పరవశత్యం నుండి విహీనపరుస్తుంది.

భారతదేశం లోనే ప్రఖ్యాత చెందిన ఘన వైద్యుడు హకీమ్ అజ్మల్ ఖాన్ ఇలా వివరిస్తున్నారు: ఈ అసహ్యకరమైన మరియు దుష్టకార్యం యొక్క ఆరంభం ఆఫ్రికా నుండి అయింది. కానీ ఇంకో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే సౌదీ అరబ్, ఈజిప్ట్, భారత దేశం ఇంకా చెప్పాలంటే ప్రపంచం మొత్తం లోనే సభ్యతా– అసభ్యత, పరిశుద్ధ–అపరిశుద్ధ దేశాలలో పరంపరంగా వస్తున్న ఈ చెడు అలావాటు దెగ్గరదెగ్గరగా మొత్తంగా వ్యాపించి ఉన్నాయి. లా హౌల వలా

ఖువ్వత ఇల్లా బిల్లాహిల్ అలియ్యిల్ అజీమ్. ఈ దుష్టకరమైన కార్యం ఎంత నష్టకరమైనదంటే దీని వలన చాలా కుటుంబాలు నాశనం అయ్యాయి, ఇప్పటికీ ఔతూనే వున్నాయి.

స్వదేసియ్యుల యొక్క దౌర్బల్యం మరియు బలహీనతే వీటికి సాక్ష్యం. కేవలం ఈ యొక్క అయోగ్య కరమైన కార్యమే నేటి మరియు రాబోయే నాటి మన వంశాలను చాలా బలహీన పరుస్తున్నాయి. యవకుల యవ్వనాన్ని బూడిదలో పోసిన పన్నీరులా మార్చివేసే ఈ సంతోషం మరియు శక్తి సామర్థ్యాలను మంటపాలు చేసే ఇంకా చెప్పాలంటే అభివృద్ధిని అణచివేసే ఎదుగుదలను దిగుదల చేసే ఒకే ఒక్క భ్రష్టకరమైన కార్యం ఈ పని. ఈ అంటు వ్యాధి యొక్క ఫలితార్థాలు మన యవ్వనపు కుర్రాళ్ళకి తెలిస్తే ఎంత బాగుంటుందో. కామంతో మూసుకున్న వీరి కళ్ళు తెరుచుకొని వీటి వల్ల ఎదురయ్యే నష్టాలను బుద్ధితెచ్చుకునే పరిజ్ఞానంతో చూస్తే ఎంత బాగుంటుందో. ఒక్క విషయం మాత్రం విశ్వాసంతో చెప్పగలిగేది ఏమిటంటే ఇంతటి వినాసనానికి కారణమయ్యే ఈ నీచ పని యొక్క అలవాటు పడే వారు ఎక్కువ శాతం నడి వయస్సు కుర్రాళ్ళే. ఇంత విశ్వాసపరంగా మరియు ఇంత గెట్టిగా చెప్పడానికి గల కారణం హకీమ్ అజ్మల్ ఖాన్ గారి వద్దకు వైద్యం కొరకు పంపబడిన కొన్ని ఉత్తరాలు. అందులో వారియొక్క పరిస్థితులను, విషాధ గాధలను విని గుండె తరుక్కుపోయేది. తన చేతులతోనే తన భవిష్యత్తును మరియు జీవితాన్ని కోల్పోయే శాస్వతంగా పశ్చాత్తాపంతో తమ చేతులను కొరుక్కుంటూ వుండిపోతున్నారు. ఈ పని యొక్క ప్రభావితం మెదడు, మనస్సు, గుండె, ఊపిరి తిత్తులు, జీర్నకోశం ఇంకా మొత్తం శరీర అవయవాల మీద ఒకే విధంగా పడుతుంది. కొన్ని రోజుల తరువాత రేత్రి పగలు ఏడుస్తు, చిందర వందరై అనుకోని పరిస్థితులను ఎదురుకోవాల్సి వస్తుంది. ఇలాంటి వ్యక్తి ఎక్కువ శాతంగా తన ప్రియ జీవితాన్ని కోల్పాయి, నిరాశ చెంది జీవితం పై విరక్తి కలిగి ఆత్మ హత్య చేసుకోవడానికి సిద్ధమౌతాడు. (హాజిక్: 225)

ఈ విషయం చెప్పింది కేవలం ఒక మామూలు మనిషైన శరీరానికి సంబంధించిన ఒక వైద్యుడు మాత్రమే. కాని మానవోపకారి అయిన, సహానుభూతి చూపే, ఇహ పరలోకంలో దయా కరుణ చూపించే ఆయన ముహమ్మద్ (సలాల్లఆలహు అలైహి వసల్లమ్) ఈ వైద్య శాస్త్రం మొదలు పెట్టక ముందే ఈ దుష్టకరమైన ప్రక్రియ యొక్క అపరాధం, దీని అపవిత్రత ముందుగానే మనకు తెలియజేసి మొత్తం మానవాళిని జాగ్రత్త పరిచారు.

سَبْعَةٌ لَا يَنْظُرُ اللهُ عَزَّوَجَلَّ إِلَيْهِمْ يَوْمَ الْقِيَامَةِ، وَلَا يُزَكِّيهِمْ، وَلَا يَجْمَعُهُمْ مَعَ الْعَالَمِينَ، يُدْخِلُهُمُ

النَّارَ أَوَّلَ الدَّاخِلِينَ إِلَّا أَنْ يَتُوبُوا، إِلَّا أَنْ يَتُوبُوا، إِلَّا أَنْ يَتُوبُوا، فَمَنْ تَابَ تَابَ اللهُ عَلَيْهِ النَّاكِحُ يَدَهُ

ఈ పని చేసేవాడు చనిపోయే ముందు పశ్చాత్తాపముతో క్షమాబిక్ష అడుగడో అల్లాహ్ అతడిని ప్రళయ దినాన అతన్ని దయాళుడిగా చూడడం దూరపు మాట, అతని ముఖం వైపు

కూడా చూడరు. మరియు వాడి పాపాలను కూడా క్షమించడు. ఇలాంటి వ్యక్తి నరకాగ్నిలో మొట్టమొదటిగా ప్రవేసించే వారిలోనే ముందుగా ప్రవేసిస్తారు అని ప్రవక్త (సలాల్లల్లాహు అలైహి వసల్లామ్) గారు సెలవిచ్చారు,

ఇంకా వివరిస్తూ చెబుతున్నారు:

ناكح اليد معلون

*హస్త ప్రయోగం చేసేవాడు దూషితుడు.*

ఇమామ్ బుఖారీ (ర.అ) గారు తమ గ్రందమైన "తరీఖుల్ బుఖారీ"లో హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (ర.అ) గారు ఇటువంటి వక్తిని గూర్చి చెప్పిన మాటను ఉల్లేఖించారు:

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ قَالَ: "يَجِيءُ النَّاكِحُ يَدَهُ يَوْمَ الْقِيَامَةِ وَيَدُهُ حُبْلَى"

*ఏ వ్యక్తి అయితే తన చేతులతో తన వీర్యాని బైటకు తీసే ప్రక్రియ చేస్తాడో వారి గురించి చెప్తున్నారు: ప్రళయదినం నాడు అతడ్ని లేపేటప్పుడు అతని చేతులు గర్భముతో వుంటాయి.* అల్లాహ్ వీటి నుండి మనల్ని కాపాడుగాక.

దిని కారణంగానే ముఫస్సిరీనే కిరామ్ నే సూరతబులల్ ముమినూమ్ యొక్క వచనం

فَمَنِ ابْتَغَى وَرَاءَ ذَلِكَ فَأُولَئِكَ هُمُ الْعَادُونَ

ఫమనిబ్తగా వరాఅ జాలిక ఫ ఉలాయిక హుముల్ ఆదూన్

*ఎవరైతే శాస్త్రియపరంగా కాకుండా ఎవ్వనపు కాంక్షలను పూర్తి చేసే దారులను ఎన్ను కుంటారో వారే హద్దు మీరి అతిక్రమించే వారు.*

ఇందులో "వరాఅ జాలిక" యొక్క సంభాషణలో వ్యభిచారం, స్వలింగ సంభోగనం, జంతువులతో చెడుకార్యం, భార్యతో వెనుక భాగం నుండి సంభోగం మరియు ముత్ఆ అంటే (కొంత కాలాని కోసం చేసుకోబడిన వివాహము) ఇతర విషయాలతో పాటు హస్తప్రయోగాన్ని కూడా వీటిలో ఒకటిగా పేర్కొన్నారు.

అల్లామా ఆలూసీ (ర.అ) గారు హస్తప్రయోగం అంటే తన చేతులతో తన వీర్యాన్ని బైటికి తీయడం దీనిని ఖజ్ఖజా మరియు జిల్డ్ ఉమైరా అనికూడా అంటారు, ధార్మిక వక్తల సమగ్ర నిర్ణయం ప్రకారం ఇది కూడా "ఫమన్ ఇబ్తగా వరాఅ జాలిక" క్రిందకు వచ్చి హరామ్ మరియు నిషిద్ధ మైనదిగా పరిగణించబడుతుంది. కొంత మంది మత విధ్వాంసులు ఈ కార్యాన్ని హారామ్ (నిషిద్ధం) గా కరారు చేయడం మీద ఖుర్ఆన్ ప్రవచనమే కాక ఇతర హదీసుల వెలుగులో ఉదా:– ప్రవక్త (సలాల్లాహు అలైహి వసల్లమ్) గారు ఇలాంటి తుచ్ఛకరమైన కార్యం చేసేవాడు దూషితుడని సెలవిచ్చారు.

عن سعيد بن جبير: عذب الله تعالى أمة كانوا يعبثون بمذاكيرهم

*హజ్రత్ సయీద్ ఇబ్నే జుబేర్ (ర.జి) గారి ఉల్లేఖనం ప్రకారం ఒక వర్గాన్ని ఈ కార్యం వలనే శిక్షించారు.*

عن عطاء: سمعت قوما يحشرون وأيديهم حبالى وأظن أنهم الذين يستمنون بأيديهم

హజ్రత్ అతా (ర,అ) గారు ఇలా వివరిస్తున్నారు. ఇలాంటి వ్యక్తుల చేతులు ప్రళయ దినం నాడు గర్భముతో వుంటాయి వంటి ఉల్లేఖనాలతో వీరు రుజువు చేశారు.[1]

ఇమామ్ కుర్తుబీ (ర.అ) గారు ఇలా సెలవిస్తున్నారు: హజ్రత్ ఇమామ్ మాలిక్ (ర.అ) గారిని ఈ పని యొక్క ఆజ్ఞ శాస్త్రియ పద్ధతిలో ఏమిటి? దీని జవాబు వారు ఇదే ఆయతును పఠించి హరామ్ అని కరారు చేశారు. అలాగే ఇతర విద్వాంసులు కూడా సమగ్రంగా దీనిని హరామ్ గానే ఘోషించారు. కొంత మందైతే దీనిని తమతో తామే వ్యభిచారము చేసుకోవడం అని అన్నారు. ఈ కార్యం ఎంతటి పాపం మరియు నీఛకరమైనదంటే ఈ కార్యాన్ని షైతాన్ తనకు తానుగా దీనిని ఉనికిలోకి తీసుకొచ్చి సమస్త మానవాళిలో దీనిని చలామని అయ్యేలా చేసిందిఈ సారాంశము ఏమిటంటే ఈ పని సహజంగా కూడా చెడు పనియే, మరియు మనిషి మనస్తత్వము కూడా ఈ పనితో దూరంగా పారిపోతుంది. ఇంకా చెప్పాలంటే ఒక మంచి పరువు గల వ్యక్తి దూరపు మాట ఒక భ్రష్టుడు కూడా ఈ కార్యాన్ని చేయడానికి సిగ్గుతో తలొంచుకుంటాడు.[2]

హజ్రత్ మౌలానా ఇద్రీస్ కాంధలవీ వివరిస్తున్నారు: పెళ్ళి చేసుకున్న భార్య లేక ఇస్లామీ పద్ధతిలో చేజిక్కించుకున్న బానిసతో పాటు శాస్త్రీయ్య పద్ధతిలో తమ యవ్వనపు కోరిక పూర్తి చేసుకోవడం తప్ప వేరే ఏ పద్ధతిలోనైనా తన మోహాన్ని పూర్తి చేసుకోవడం హలాల్ (శాస్త్ర సమ్మతము కాదు). దీనిలో వ్యభిచారము కూడా వుంది. మరియు ఏ స్త్రీ తోనైతే పెళ్ళి నిషేధమో (ఉదా:– తల్లి, చెల్లి) ఆ పెళ్ళి కూడా దీనిలో ఉద్దేసింపబడింది. భార్య లేక బానిస తో అపరిశు భ్రమైన పరిస్థితిలో సంభొగం కూడా ఇందులో వుంది. భార్యతో వెనుక భాగంలో సంభోగేచ్ఛ చేయడం మనిషి, లేదా చిన్న పిల్లలతో లేక జెంతువులతో తన ఇచ్ఛను తీర్చుకుంటాడో వీరందరూ దీనిలో లెక్కింపబడ్డారు. విద్వాంసుల సమగ్ర నిర్ణయం ప్రకారం హస్తప్రయోగం అంటే తన చేతులతో తన వీర్యాన్ని తీసే ప్రక్రియ కూడా వీటిలో ఒకటిగా పరిగణింపబడింది.[3]

సారాంశము ఏమిటంటే ఈ కార్యం తెలివి, బుద్ధి, వివేకముగాను ప్రతి విధాలా ఒక నీఛ మైన ప్రక్రియ మరియు దూషింప దగ్గ విషయం. కాని ఈ కాలంలో అవసరం వున్నాకానీ పరిస్థితులు అనుకూలంగా లేని వలన సంఘంలో వున్న పట్టింపులు, ఆచారాలు మరియు భవిష్యత్తులో నిలకడ పొందడం కొరకు ఆలస్యము చేసి తమ జీవితం మీద పట్టు దొరికే వరకు ఆగడం

1. రూహుల్ మఆనీ: 9/10 సంక్షిప్తంగా; 2. అల్ జామిఉ లి అహ్కామిల్ ఖుర్ఆన్: 12/81; 3. మారిఫుల్ ఖుర్ఆన్ ఇద్రీసీ

ప్రస్తుత పరిస్థితుల యవ్వనపు హంగులు, మరీ సిగ్గుమాలిన బ్యానర్‌లు, చిన్న బట్టలు వేసుకున్న ఆడవారి బొమ్మల న్యూస్ పేపర్‌లు, ఇంకా చెప్పాలంటే సర్వసాధారణంగా వాడుకలో వచ్చే వస్తువుల (సబ్బులు, షాంపూలు, నూనె) మీద కూడా ఆడవారి బొమ్మలు, ఫొటోలు, తమ తమ అవయవాల పరిమాణాన్ని చూపించే పలుచటి బట్టలు, వారితో సానిహిత్యంగా కలయిక, టీవీ ద్వారా ప్రసారమయ్యే అసభ్యమైన, హాని కరమైన కార్యక్రమాలు కలసికట్టుగా చూడడం, సినిమా షికారులకు వెళ్ళడం, స్త్రీలు పురుషులతో కలిసి పనిచేయడం మొదలగునవి వీటన్నిటి కారణంగా యవ్వనపు జీవితంలోకి అడుగు పెట్టే ప్రతి యువకుడు తమ ఆరంభ జీవితం లోనే ఈ పనికి అలవాటు పడుతున్నారు. కొద్ది క్షణాల నిషిద్ధపు సంతృప్తి కొరకు జీవితపు శాస్త్రియ్య పర్వసత్యాన్ని కోల్పోతున్నారు. ఫలితం నడి యవ్వనం లోనే జీవితం మీద విరక్తి కలిగి భవిష్యత్తు పై నిరాశ ముసలితనం లో వుండే బలహీనత కంటే యక్కువ దుర్బల మైన జీవితం, అవమానపు అనుమానపు భయంతో తన ప్రియ జీవితాన్ని వదిలి ఆత్మ హత్యలు చేసుకునే పన్నాగాలు పన్ను తున్నారు. అల్లాహ్ మనల్ని కాపాడుగాక. దీని కారణం ఒక్కటే పెళ్ళిని సర్వసాధారణంగా ఉపయోగ పడే అన్నం నీరు ఇతర వస్తువులలా కాకుండా కేవలం అవసరం తీర్చడానికి తన యవ్వనపు కోరికలను పూర్తి చేసే వస్తువులా భావించడం దీనితో పాటు నానారకాల ఆనవాయితీలు, వివిధ రకాల నియమ నిబంధనల వలన ఒక సులువు తరంగా దొరికే శాస్త్రియ్యమైన పద్ధతిలో జరిగే పెళ్ళి ఒక కష్టతరమైన విషయంగా మారిపోయింది. యవ్వనం ఎలాంటి కీలకతరమైనదంటే హలాల్ పద్ధతిలో జరిగే పని శాస్త్రియ్య పద్ధతిలో జరుగకపోతే మనిషి ఎలాంటి చెడు దారినైనా ఎన్నుకోవడానికి వెనకడుగు వేయడు. ఉదాహరణకు మనిషి ఆకలి, దప్పిక తీర్చడానికి ఏదైనా ఖరీదైన భోజనం లభ్యం కాకపోతే అసుచి అయిన పదార్థాలను మరియు నిషేధింపబడిన వాటిని భుజించడానికి ఏమాత్రం వెనుకడుగు వేయడు.

కాబట్టి ఎవరైతే ఈ మొత్తం కార్యాలనుండి రక్షణ మరియు విముక్తి పొందాలనుకుంటారో, జితేంద్రుడిగా జీవనం సాగించాలనుకుంటారో వారికి రెండే రెండు దారులు. 1. ఉన్నపణంగా ఒక మంచి గుణవంతురాలిని చూసి పెళ్ళి చేసుకోవడం, 2. శక్తి సామర్థ్యం లేకపోతే పరిస్థితులు అనుకూలమయ్యేవరకు నిరీక్షించి తమ చూపులను మనస్సును నిర్మళంగా వుంచేందుకు ప్రయత్నం చేయాలి.

అయినప్పటికి నేటి తరం యువ తరం అమ్మాయిలు అబ్బాయిలు ధర్మనిష్టలు, విద్యావంతులు కూడా పెళ్ళికి కారణం లేకుండానే నిరాకరిస్తున్నారు. కారణం లేకుండా అని ఎందుకు అంటున్నానంటే ఏ కారణమైతే వారు వెల్లడిస్తున్నారో ధర్మానుసారం ఇది కారణమే కాదు. అజాగ్రత్త, ఒక అపరాధం. వచ్చే సంచికలో దీని గురించి వివరించడం జరుగుతుంది.

---

మూలం: షాదీకా ఇస్లామీ తసవ్వుర్ ఉర్దూ; మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్
అనువాదం: ముఫ్తి హుసేన్ సాహబ్ మజాహిరీ పొడపాడు, గుంటూర్ జిల్లా. 9700710165

# పైగామ్ ఎ ఖుర్‌ఆన్

لولم ينزل غير هذه السورة لكفت الناس، لأنها شملت جميع علوم القرآن

**ఖుర్‌ఆనే కరీమ్ మే సిర్ఫ్ యహీ ఏక్ సూరహ్ ఉతారా జాతా తబ్ భీ లోగోం కీ హిదాయత్ కేలియే కాఫీ హువా జాతా, క్యూంకే ఇస్మే పూరే ఖుర్‌ఆన్ కా ఖులాసా హై.**

సూరతుల్ అస్ర్

–ఇమామ్ షాఫయీ (ర.అ)

ఏ సూరహ్ మక్కా మే నాజిల్ హువా. ఇస్ మక్కీ సూరత్ మే 3 ఆయతేం హైం.

بسم الله الرحمن الرحيم  బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

*షురూ అల్లాహ్ కే నామ్ సే జో సబ్ పర్ మెహెర్బాన్ ఔర్ బొహొత్ మెహెర్బాన్ హై.*

وَالْعَصْرِ  (1) వల్ అస్ర్

*జమానే కీ ఖసమ్*

إِنَّ الْإِنْسَانَ لَفِي خُسْرٍ  (2) ఇన్నల్ ఇన్‌సాన లఫీ ఖుస్ర్

*ఇన్‌సాన్ హఖీఖత్ మే బడే నుక్‌సాన్ మే హై.*

యానీ జమానే కీ తారీఖ్ ఇస్ బాత్ పర్ గవాహ్ హై కే జో లోగ్ ఈమాన్ ఔర్ నేక్ అమల్ సే దూర్ హైం వో బడే నుక్‌సాన్ మే హైం. ఇస్‌లియే కే ఐసీ బొహొత్ సీ ఖౌమోం కో (జో ఈమాన్ ఔర్ నేక్ అమల్ సే దూర్ థే) దునియా మే హీ ఆస్మానీ అజాబ్ కా సామనా కర్‌నా పడా. (జైసే ఫిరౌన్ ఔర్ ఉస్కీ ఖౌమ్). హర్ జమానే మే అల్లాహ్ తఆలా కీ తరఫ్ సే ఉతారీ హుయీ కితాబేం ఔర్ అల్లాహ్ కే భేజే హువే పైగంబర్ ఇస్ బాత్‌కో యాద్ దిలాతే రహేం ఔర్ డరాతే రహేం కే అగర్ ఈమాన్ లాకర్ నేక్ కామ్ నా కరేం తో ఆఖిరత్ మే బొహొత్ సఖ్త్ అజాబ్ ఇన్‌సాన్ కో మిల్నే వాలా హై.

إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَتَوَاصَوْا بِالْحَقِّ وَتَوَاصَوْا بِالصَّبْرِ

(3) ఇల్లల్ లజీన ఆమనూ వ అమిలుస్ సాలిహాతి వ తవాసవ్ బిల్ హఖ్ఖి వ తవాసవ్ బిస్ సబ్ర్

*సివాయే ఉన్ ఇన్‌సానోం కే జో ఈమాన్ లాయేం, నేక్ కామ్ కరేం, ఏక్ దూస్రే కో హఖ్ బాత్ కీ నసీహత్ కరేం ఔర్ ఏక్ దూస్రే కో సబర్ (కర్నే) కీ నసీహత్ కరేం.*

ఇస్సే మాలూమ్ హువా కే ఖుద్ నేక్ బన్‌జానా ఇన్‌సాన్ కీ నజాత్ (యూనీ జహన్నమ్ సే బచ్ కర్ జన్నత్ మే చలేజానే) కేలియే కాఫీ నహీ హై. బల్కే అప్నే అప్నే తాఖత్ ఔర్ హైసియత్ కే లిహాజ్ సే దూస్రోఁ కో హఖ్ బాత్ బతానా ఔర్ సబర్ కీ తల్‌ఖీన్ కర్నా భీ జరూరీ హై. ఔర్ ఖుర్‌ఆన్ కీ జుబాన్ మే సబర్ కెహ్తే హైఁ ఉన్ ఖ్వాహిషాత్ కో కుచల్నే కో జో ఇన్‌సాన్ కో అల్లాహ్ కే హుకుమోఁ సే రోక్తీ హెూఁ యా బురాయియోఁ కీ తరఫ్ లేజాతీ హెూఁ, ఔర్ ఇసీ తరహ్ పరేషానియోఁ కే వఖ్త్ అల్లాహ్ కీ తక్‌దీర్ పర్ ఏతెరాజ్ కర్నే సే అప్నే ఆప్‌కో రోక్నే ఔర్ అల్లాహ్ కే ఫైస్లే పర్ రాజీ రెహ్నే కో. ఔర్ యాద్ రహే కే పరేషానీ కే వఖ్త్ అల్లాహ్ కీ తక్దీర్ పర్ షిక్వా–షికాయత్ కియే బగైర్ ఉస్ పరేషానీ కో దూర్ కర్నే కేలియే కోయీ జాయజ్ తద్బీర్ ఇస్తెమాల్ కర్నా సబర్ కే ఖిలాఫ్ నహీ హై. ఇస్కీ మజీద్ తఫ్‌సీల్ సూరే ఆలే ఇమ్రాన్ కీ ఆఖ్రీ ఆయత్ మే ఆయేగీ. ఇన్‌షాల్లహ్.[1]

**సబఖ్:** ఇస్ సూరత్ మే అల్లాహ్ తఆలా నే 2 అహమ్ సబఖ్ సిఖ్‌లాయే హైఁ.

حكم اللّٰه تعالى بالوعيد الشديد لأنه حكم بالخسارة على جميع الناس
إلا من كان آتيا بأشياء أربعة أو متصفا بصفات أربع،

1. వహీ ఇన్‌సాన్ ఫాయిదే మే హై జిస్మే 4 చీజే హెూఁ. అ) ఈమాన్ హెూఁ, ఆ) నేక్ కామ్ కర్నేవాలా హెూఁ, ఇ) లోగోఁ కో అచ్ఛీ బాతేఁ బతాతా హెూఁ, ఈ) గునాహెూఁ ఔర్ బురీ బాతోఁ సే బచ్నే ఔర్ అల్లాహ్ కే ఫైస్లే పర్ రాజీ రెహ్నే కీ తర్‌గీబ్ దేతా హెూఁ.

الإنسان وإن ربح الثورة الكبيرة والمال الوفير،

فهو في خسارة محققة، إن لم يعمل للآخرة عملا طيبا صحيحا.

2. ఇస్కే అలావా జిత్నే భీ లోగ్ హైఁ, చాహే వో దునియా కే ఏతెబార్ సే జిత్నీ భీ తరక్కీ కరే వో సబ్ హఖీఖత్ మే నుక్‌సాన్ హీ మే హైఁ.[2]

